# ఉద్యోగ సమస్య, రైలుప్రమాదం

గొడవర్తి భాస్కరరావు

మండుతూన్న ఎండలో యెన్ని ఆఫీసులు తిరిగాడు, ఒకటా రెండా- సవాలక్ష- కనపడ్డ ప్రతిఆఫీసుకూ వెళ్లాడు. ప్రతిఆఫీసరుముందూ తన కష్టపరంపరని ప్రదర్శించాడు. 'ఊ' అని సాగనంపినవారు కొందరు, ప్రస్తుతం ఖాళీలేదన్నవారు కొందరు, మళ్లారమ్మన్నవారు కొందరు రోజూ ఇదేవరస. వెంకట్రావు నిలువునా ఆశాభంగ పడిపోయాడు.

వెంకట్రావు కలలోకూడా తన జీవితం ఇలా ఐపోతుందని అనుకోలేదు. తను చదువుకునేటప్పుడు "ఏదోకష్టపడి చదువుతున్నాం, ఫలితం లేకపోదు. డిగ్రీ కాస్తా చేతపట్టుకున్నాం అంటే ఎక్కడోఅక్కడ గుమస్తాఉద్యోగమైనా రాక పోదు. ఆ డెభ్భై రూపాయిలే చాలు, ఎలాగో అలాగ పొట్టపోసుకోవచ్చు కష్టపడి చదువు చెప్పించినందుకు అమ్మా, నాన్ననీ సుఖపెట్టినవాణ్ణవుతాను" అనుకునేవాడు, అలా ఆలోచిస్తూ, ఆలోచనల్లో తన భవిష్యత్తును చూసుకుని ఆనందపడేవాడు.

తనకు పూర్తిగా నమ్మకం ముందు ముందు తన జీవితం చీకూ చింత లేక సుఖంగా గడిచిపోతుందని ఆ నమ్మకంతోనే అహోరాత్రాలు కష్టపడి చదివాడు,

చదువు పూర్తిఅయింది, ఆ డిగ్రీ కాస్తా చేత పట్టుకున్నాడు. పట్టుకున్న తక్షణం, ప్రతి ఆఫీసులో ప్రత్యక్షమయాడు. ప్రతి ఆఫీసరు ముందూ హాజరయాడు.

తుదకు ఫలితం ఇది,

వెంకట్రావు నిలువునా ఆశాభంగ పడిపోయాడు. తలక్రిందులైన తన జీవితంముందు చింతాక్రాంతంగా కూర్చుని ఏదో తలపోస్తున్నాడు.

"ఏరా నాయనా? చూడు, అప్రక్కింటి రుక్మణమ్మగారు పిల్లాడికి అలా స్కూలోంచి రావడవేమిటి, ఇలా ఉద్యోగం దొరకడవేమిటి, ఎంత అదృష్టవంతుడో! ఎందుకైనా పెట్టి పుట్టాలి" అని తల్లి ఒకనాడు అన్నంవడ్డిస్తూ అన్న మాటలు, గుర్తుకు తెచ్చుకున్నాడు. ఒళ్ళంతా సూదులు గుచ్చినట్టయింది వెంకట్రావుకు ఏం చేస్తాడు? తన్నుతానే అసహ్యించుకున్నాడు. తన అసమర్థతకి తన్నుతాను చెడ తిట్టుకున్నాడు.

తను పుట్టింది పల్లెటూరు, కాని చదువుమాత్రం పెద్ద పట్నవాసంలో చదివాడు, చదువు పూర్తి చేసింది మొదలు కనుపించిన ప్రతి పత్రికనీ ఎంతో ఆదుర్దాతో చదివేవాడు, కావాలన్న ప్రతిచోటకి అప్లికేషన్ పడేసేవాడు, పత్రికల్లో ఎడ్వర్టైజ్మెంట్ భాగాలన్నీ వెంకట్రావుకి కంఠస్తమనే చెప్పాలి.

ఎన్నికవర్లు, ఎన్నిస్టాంపులు ఖర్చుచేశాడో లెఖేలేదు. కాఫీ అయినా మాని మొదట కవరు కొని వ్రాసేవాడు.

ఎంత కష్టపడ్డాడో చూపేవాళ్ళకు కూడా జాలి కలిగేది. అయ్యో! అనిపించేది. కారణం మరేం లేదు అసలే మధ్యతరగతి కుటుంబం.

అతి కష్టంమీద ఈదుకొస్తున్నాడు తండ్రి సంపార సాగరాన్ని, అక్కడికి ప్రతివాళ్లకీ ఆశ్చర్యంగానే ఉండేది పిల్లలకి ఎలా చదువులు చెప్పిస్తున్నాడు. పెళ్ళిళ్లు, కార్యాలు ఏలాగ చేస్తూ వున్నాడు. పైగా రోజు రోజూ సత్రంలా వచ్చేపోయే బంధుకోటి అని అందరికీ ఆశ్చర్యంగానే ఉండేది;

కాని ఒక్కసారైనా వెంకట్రావు తండ్రి తింటున్నాడో, పస్తుంటున్నాడో, చదువులకి

అప్పు చేస్తున్నాడో మాటవరసకైనా ఎవరితోనూ చెప్పుకునేవాడు కాదు. నిజమే, చెప్పుకునేంలాభం

అలా ఏం కష్టపడ్డాడో ఏమో మొత్తంమీద కుర్రవాడు వెంకట్రావుని బి.ఏ. వరకూ చదివించాడు, కుర్రాడి చదువు పూర్తయింది ఇంక మన కష్టాలు గట్టెక్కినట్లే అనుకున్నాడు. మనకేం లోటుండదని ఎన్నెన్నో కలలు కన్నాడు. ఆశాసౌధాలని నిర్మించుకున్నాడు.

తనా పెద్దవాడయాడు, ఇకముందు కుర్రాడి సంపాదనలోనే సరదాగా హాయిగా కాలాక్షేపం చేయవచ్చనీ, ఇంక తను కష్టపడ నవసరంలేదనీ కలలుకని తనలో తాను మురిసి పోయాడు.

అప్పుడే ఆరునెలలు కూడా దాటుతూంది. వెంకట్రావు చదువు పూర్తిచేసుకుని ఇంటికి వచ్చాడు, కాని. ఇంతవరకూ ఎక్కడా ఉద్యోగం దొరకలేదు. ఏం చేస్తాడు, రమ్మన్న చోటకల్లా వెళుతున్నాడు. కాళీఉన్న చోట్లకల్లా దరఖాస్తులు పంపు కుంటున్నాడు ఫలితం సున్న. పైకి చెప్పుకోటంలేదు కాని వెంక ట్రావు లోపల్లోపల హతమారి పోతున్నాడు, కృశించి పోతున్నాడు. ప్రక్కింటి రుక్మిణమ్మగా రబ్బాయికి బోటలు మార్కులు తనకంటె తక్కు వగా వచ్చినా. క్లాసు రాకపోయినా పురి ఆదేం మహత్తో తకీమని ఉద్యోగం దొరికింది, ఎంత కష్టపడి చదివితే ఏంలాభం. ఉద్యోగం దొర క్కపోయాక ఛీ, వెదవ బ్రతుకు అనుకున్నాడు.

ఆలా నిలువునా ఆశాభంగ పడిపోయిన వెంక ట్రావు తలక్రిందులైన స్వప్నంమీద కూర్చుని మేఘావృత గగనాన్ని చూస్తున్నాడు.

హోరునగాలి. అసలే వెంకట్రావు గుండెల్లో ఉద్యోగం దొరకలేదనే భాధతోకూడిన తుపా నుతో బాధ పడుతున్నాడు. దానికి సాయం— పచ్చని చెట్లనిచూస్తూ ఓక్షణంపాటు. ప్రపంచాన్ని మరిచిపోదాం అనుకుంటూంటే అందుకూ నోచు కోలేదు. గాలి హోరున వీస్తోంది వర్షం. చెట్లువిరిగి పడిపోతున్నాయి,

. ఏదోఆలోచిస్తూ అల్లాగే అరుగుమీద కూర్చుం డిపోయాడు.

'ఈహోరు గాలిలో ఇక్కడెందు కూర్చుం టావు లోపలకు రారా నాయనా' తండ్రి బ్రతి మాలాడు.

"పోస్టు వచ్చేవేళ" అన్నాడు వెంకట్రావు.

"ఈ వర్షంలో నీకోసం ఉత్తరాలు ఎవరు పట్టుకొస్తారు. రా లోపలకురా" అని తండ్రి మెల్లిగా ఇంట్లోకి వెళ్ళిపోయాడు.

ఉరుములు, మెరుపులు. గాలి హోరున వీస్తోంది. చెట్లు విరిగి పడుతున్నాయి. జల్లు మీదపడి వెంకట్రావు తడిసి ముద్దయిపోయాడు. ఉత్తరంకోసం ఎదురుచూస్తున్నాడు. వర్షం వెలి సింది. అక్కడ పోస్టు జవాను ఇంకా 200 గజాల దూరంలో ఉండగానే ఇక్కడ వెంక ట్రావు గజగజా వణుకుతున్నాడు. ఉత్తరం వచ్చిందో లేదో !

"నాకేదైనా లెటర్ వచ్చిందా" అనుమానం తోనే అడిగాడు.

"వచ్చింది సార్, ఏదో రిజిష్టర్డు లెటర్. ఉద్యోగం వచ్చిం దేమోలెండి" అన్నాడు రోజూ ఈ సన్నివేశానికి అలవాటు పడిపోయిన పోస్టు జవాను,

ఇంకా వెంకట్రావు ఉత్తరం తీసుకోకుండానే "నాన్నా, నాన్నా" అని అరిచాడు.

ఏమిటో అని నిర్ఘాంతపడి తల్లీ, తండ్రీ ఇవ తలకు వచ్చారు.

"ఇదిగో ఉద్యోగానికి ఆర్డరు వచ్చింది"

"ఏవూరు" తండ్రి ఆత్రంగా అడిగాడు.-తల్లి మొహం ఆంతచేసుకుని చూస్తూ నుంచుంది,

వెంకట్రావు ఉత్తరం గబగబా చదవటం మొదలు పెట్టాడు .

డియర్ వెంకట్రావు,

నీ ఉత్తరం అందింది ఎల్లాగో అల్లా నానా అవస్థాపడి మా ఆఫీసరు కాళ్లు పట్టుకుని నీకు ఉద్యోగం సిఫార్సు చేయించాను. 18 వ తారీ

ఖన నీవు జాయిన్ కావాలి. లేకపోతే మరొకడు తన్నుకు పోతాడు. వెంటనే బయలుదేరు.

మిత్రుడు
శంకర్.

ఆ ఉత్తరం చదివిన వెంకట్రావు ముఖం పద్మంలా వికసించింది. తల్లి, తండ్రీ ఆనందానికి మేరలేదు.

సరే రేపే ప్రయాణం అన్నాడు వెంకట్రావు. తండ్రి పంచాంగం చూసి 'అదృష్టవశాత్తూ తిథి, వార నక్షత్రాలు కూడా బాగానే కుదిరాయి ప్రొద్దునే ఐదుగంటలకు బయలుదేరు నాయనా' అన్నాడు.

వెంకట్రావు హుషారుగా బట్టలూ గట్రా అన్నీ సర్దుకుని ప్రొద్దున్నే ప్రయాణానికి సర్వసన్నాహాలూ పూర్తిచేసుకున్నాడు.

ఆరాత్రి వెంకట్రావుకు నిద్రేపట్టలేదు ఆలోచనలన్నీ ఉద్యోగంమీదనే. ముందుజీవితం మీదనే. ఎక్కడో ఏదో ఇంద్రధనస్సుమీద నడుస్తున్నట్టు ఊహించుకున్నాడు

రాత్రి మూడుగంట లయింది "లేరానాయనా అప్పుడే మూడుగంటలైపోయింది. లేచి మొహం కడుక్కొని, స్నానంచేసి బైల్దేరుదుగాని, లే" అంటూ తండ్రి కళ్లు నలుపుకుంటూ వెంకట్రావును లేపడానికి వచ్చాడు. వెంకట్రావు పలకలేదు. ఎలాపలుకుతాడు? జ్వరం. ఒళ్లు సలసల్లాడుతోంది ఎలాగ? ఏంచెయ్యడం? ఈప్రయాణం ఆగితే ఉద్యోగంరాదు. ఏలాగైనా వెళ్ళి తీరాలి. ఏంచెయ్యడానికి తోచక తల్లీతండ్రీ ఖంగారు పడుతున్నారు.

వాళ్ళ కేమిఅర్థంకాలేదు, కుర్రాణ్ణిచూస్తే — చాలా హైఫీవరులో ఉన్నాడు - పలవరింతలు - స్పృహలోనేలేదు. పిలిచినా పలకడంలేదు.

వాళ్ళకేం పాలుపోవటంలేదు. పక్కింటి రామయ్యగార్ని సలహా అడిగాడు ఆయన ఆలోచించి ఆలోచించి, ఇలాఅన్నాడు.

'ఉద్యోగం దొరక్క బెంగతో తిండితినక, తిరిగితిరిగి రోగంతెచ్చుకున్నాడు - ఇప్పుడు మీ అదృష్టం వలన రుక్మిణమ్మగారి పిల్లాడు చేసిన సహాయం వల్ల ఉద్యోగం దొరికింది - రోగంతో వున్నాడని వెనుకాడితే ఉద్యోగాలు మనకోసం ఆగవు. కుర్రాణ్ణి మీరుఇద్దరూ వెంటబెట్టుకొని వెంటనే బైల్దేరండి' అని ప్రక్కింటి రామయ్యగారు సలహా యిచ్చాడు.

ఒడుదుడుకుల్లోఉన్న వెంట్రావుతల్లిదండ్రులు రామయ్యగారి సలహా బాగా ఉందని సంతోషించి ఆరోజే ప్రయాణం కట్టారు.

వెంకట్రావు మనస్పృహలోలేడు. చాలాజ్వరంతోఉన్నాడు. రైలువచ్చే వేళ అయింది. తల్లి కంట తడిపెట్టుకుంటూ వెంకట్రావు తల నిమురుతూ దుఃఖపడుతూంది.

రైలు కూలీ గంటకొట్టాడు. మరుక్షణంలో పొగకక్కుతూ భయంకరంగా రైలువచ్చి రాజమండ్రీ స్టేషన్ ముందరనిలబడింది. చాలాహడావిడిగా జనంతో నిండియుంది - స్టేషన్ - వెంకట్రావుని మెల్లిగా పెట్టెలోకి తీసుకెళ్ళి ప్రాధేయపడి మొత్తంమీద ఒకచోట పరుండపెట్టారు - ఎక్కడ వెంకట్రావుకి నొప్పికలుగుతుందో అని తల్లి కళ్ళలో కళ్ళుపెట్టుకొని ఆదుర్దా పడుతూంది.

చీకటిపడింది - చీకటిని చించుకుంటూ - ప్రపంచంలో తనకేం అడ్డులేనట్టుగా రైలు గబాగబావెళ్ళిపోతూంది. ఒకప్రక్క వెంకట్రావుమీద ఉండే ప్రేమచేత ఎక్కడనొప్పి తగులుతుందో అని ఆందోళన - ఒకపక్క రైలుశబ్దం విన్నప్పుడల్లా ఎక్కడ పట్టాలు జారిపోతుందో అనిభయం మహాభయం కరంగా యుంది - ఏంఃర్థంకావటంలేదు - తీరాఉద్యోగం ఉంటుందో, ఊడుతుందో!

వెంకట్రావు తల్లిదండ్రుల కొడుకుమీద చేతులుపెట్టుకుని గాభరాపడుతున్నారు.

వెంట్రావు కొంచం స్పృహలోకి వస్తున్నాడు. కళ్లువిప్పి దీనంగా, తల్లిదండ్రులకేసిచూస్తున్నాడు. ఒకరి కళ్లు ఒకరితో విశ్శబ్దంగా మాట్లాడుకుంటు వున్నాయి.

హఠాత్తుగా పెద్దహోరు- రైలు కిటికీలనుంచి వర్షపుచినుకులు లోపలికి పడుతున్నాయి గాలి జోరుగా వీస్తోంది. ఠపీలుమని పెద్దశబ్దం- వెంకట్రావు ఉలిక్కిపడి గట్టిగాఅమ్మా!- నాన్నా! అనికేకలు. వెంకట్రావ్.... వెంకట్రావ్- తల్లిదండ్రులకేకలు-

రైలు పడిపోయింది. వెంకట్రావు ఉద్యోగ సమస్య రైలుపట్టాల కిందపడి ఛిన్నా భిన్నమైపోయింది.